ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 20.08.2025 సమయం.12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. బీహార్‌లో ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితాతో సహా వివిధ అంశాలపై ప్రతిపక్ష పార్టీలు ఆందోళనకు దిగడంతో పార్లమెంటు ఉభయ సభలు మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడ్డాయి.
2. ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు పార్లమెంట్ హౌస్‌లో నామినేషన్ దాఖలు చేశారు.
3. చైనా – భారత్ ల మధ్య విమాన అనుసంధానాన్ని వీలైనంత త్వరగా పునరుద్ధరించేందుకు ఒక ఒప్పందాన్ని ఖరారు చేయడానికి ఇరు దేశాలు అంగీకరించాయి.
4. గుజరాత్, గోవా, మహారాష్ట్ర తీరప్రాంతాల్లో ఈరోజు అతి భారీ వర్షాలు కురుస్తాయని, భారత వాతావరణ శాఖ అత్యంత అప్రమత్తం రెడ్ అలర్ట్ జారీ చేసింది.

--------------------

**PARLIAMENT – ADJOURN**

బీహార్‌లో ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితాతో సహా వివిధ అంశాలపై ప్రతిపక్ష పార్టీలు ఆందోళనకు దిగడంతో పార్లమెంటు ఉభయ సభలు మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడ్డాయి. ఉదయం 11 గంటలకు లోక్‌సభ సమావేశమైనప్పుడు బీహార్ ఓటరు అంశంపై చర్చకు డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు నిరసన ప్రారంభించాయి. నిరసన తెలుపుతున్న సభ్యుల ప్రవర్తనపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అసంతృప్తి వ్యక్తం చేస్తూ, సభ కార్యకలాపాలకు అంతరాయం కలిగించడం సముచితం కాదని అన్నారు. ఆందోళనకు దిగిన ప్రతిపక్ష సభ్యులకు

పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ, ఫలితం లేకపోవడంతో స్పీకర్ మధ్యాహ్నం 12 గంటల వరకు సభను వాయిదా వేశారు.

రాజ్యసభలో కూడా ఇలాంటి పరిస్థితులే ఉన్నాయి. ఉదయం 11 గంటలకు రాజ్యసభ సమావేశమైనప్పుడు, డిప్యూటీ చైర్మన్ హరివంశ్ మాట్లాడుతూ, వివిధ అంశాలకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీల నుండి తనకు 18 వాయిదా నోటీసులు వచ్చాయని, అయితే ఆ నోటీసులను రూలింగ్ కారణంగా తిరస్కరించామని చెప్పారు. దీని తర్వాత ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయడం ప్రారంభించారు. గందరగోళం కొనసాగడంతో, డిప్యూటీ చైర్మన్ సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు.

**NSD**

-----------------------

**RADHAKRISHNAN – NOMINATION**

ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు పార్లమెంట్ హౌస్‌లో నామినేషన్ దాఖలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జె.పి. నడ్డా, కిరెన్ రిజిజు, ఎన్డీఏ మిత్రపక్షాల నాయకులు ఎల్జేపీ (ఆర్)కి చెందిన చిరాగ్ పాస్వాన్, జెడి (యు)కి చెందిన రాజీవ్ రంజన్ సింగ్, ఎన్సీపీకి చెందిన ప్రఫుల్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ఉపరాష్ట్రపతి ఎన్నికకు నామినేషన్ వేసే ముందు సి.పి. రాధాకృష్ణన్ పార్లమెంటు భవన సముదాయంలోని ప్రేరణ స్థల్ వద్ద మన దేశ ప్రముఖ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాల వద్ద పుష్పగుచ్ఛాలతో నివాళి అర్పించారు. ఉపరాష్ట్రపతి ఎన్నిక వచ్చే నెల 9న జరుగుతుంది.

**NSD**

-----------------------

**LS PARL BILLS**

జమ్ము కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ సవరణ బిల్లు 2025 ను కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు లోక్ సభలో ప్రవేశపెడతారు. జమ్ము కాశ్మీర్ పునవ్యవస్థీకరణ సవరణ బిల్లు 2019ని మరింతగా సవరించేందుకు ఈ బిల్లును రూపొందించారు. దీంతో పాటు 130వ రాజ్యాంగ బిల్లు 2025, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వ సవరణ బిల్లు 2025ను కూడా మంత్రి సభలో ప్రవేశపెడతారు. కాగా, ఆన్లైన్ గేమింగ్ ప్రమోషన్, నియంత్రణ బిల్లు 2025ను కేంద్ర సమాచార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈరోజు లోక్ సభలో ప్రవేశపెడతారు. ఆన్లైన్ ఆటల వల్ల కలిగే సామాజిక, ఆర్థిక, మానసిక ఒత్తిడులు నివారించడానికి, వ్యక్తిగత గోప్యతకు సంబంధించిన ప్రతికూల ప్రభావం నుంచి పౌరులను, ముఖ్యంగా యువతను కాపాడడానికి ఈ బిల్లును రూపొందించారు.

**NSD**

**----------------------**

**MORN. CHINESE FM VISIT**

చైనా – భారత్ ల మధ్య విమాన అనుసంధానాన్ని వీలైనంత త్వరగా పునరుద్ధరించేందుకు ఒక ఒప్పందాన్ని ఖరారు చేయడానికి ఇరు దేశాలు అంగీకరించాయి. న్యూఢిల్లీలో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి, విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ మధ్య జరిగిన ద్వైపాక్షిక చర్చల సందర్భంగా ఇరుపక్షాలు ఈ ఒప్పందానికి వచ్చాయి. పరస్పర ఆసక్తి ఉన్న ద్వైపాక్షిక, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై ఈ సమావేశంలో రెండు పక్షాలు సానుకూల, నిర్మాణాత్మక చర్చలు జరిపాయని మా ప్రతినిధి తెలియజేస్తున్నారు.  ఇండో-చైనా సరిహద్దు ప్రాంతాలలో శాంతి సామరస్యాన్ని కొనసాగించడానికి సమర్థవంతమైన సరిహద్దు నిర్వహణను కొనసాగించడానికి వర్కింగ్ గ్రూప్ ఏర్పాటు తదితర అంశాలు వీటిలో ఉన్నాయి. ఒప్పందంలో భాగంగా వచ్చే ఏడాది ఇరు దేశాల ప్రజల మధ్య పరస్పర మర్పిడిలపై భారత్-చైనాల ఉన్నతస్థాయి యాంత్రంగ మూడవ సమావేశం జరుగుతుంది.

**NSD**

**----------------------**

**MODI - RAJIV**

మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు ఈరోజు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ నాయుకులు రాజీవ్ గాంధీకి నివాళి అర్పిస్తున్నారు.

**NSD**

**----------------------**

**FUR. REV. REKHA GUPTA ATTACK**

ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తాపై ఢిల్లీలోని ఆమె నివాసంలో జరిగిన దాడి వెనుక ఉన్న నిందితులను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిని బిజెపి ఖండించింది. ఘటనా స్థలంలో ఉన్న ఉన్నవారు నిందితుడిని పట్టుకున్నారని, ఈ కేసుపై పోలీసులు విచారణ ప్రారంభించారని ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా తెలిపారు. ముఖ్యమంత్రికి వైద్యులు పరీక్షలు చేశారని, ప్రస్తుతం రేఖా గుప్తా క్షేమంగా ఉన్నారని విరేంద్ర సచ్ దేవా తెలిపారు.

**SB – VIRENDRA SACHDEV**

కాగా ముఖ్యమంత్రిపై జరిగిన దాడిని ఢిల్లీ మంత్రి పర్వేష్ సాహిబ్ సింగ్ ఖండించారు. ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇది ప్రజాస్వామ్య విలువలపై ప్రత్యక్ష దాడి అని ఆయన సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు. ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత అతిషి కూడా ఈ దాడిని ఖండించారు. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలకు, నిరసనలకు చోటు ఉంటుందని, కానీ హింసకు చోటు లేదని అతిషి సామాజిక మాధ్యమ పోస్ట్ లో తెలిపారు.

**NSD**

**----------------------**

**RELIEF – WORKERS**

ఈ రోజు ప్రపంచ మానవతా దినోత్సవం సందర్భంగా ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రెస్ సహాయ రక్షణ సిబ్బందిని ప్రశంసించారు. ప్రపంచవ్యాప్తంగా ఘర్షణలు, విపత్తుల మధ్య వీరి భద్రతను కాపాడుకోవడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రపంచవ్యాప్తంగా విపత్తులో చిక్కుకున్న 300 మిలియన్లకు పైగా ప్రజలకు ఈ మానవతా

సహాయకులు చివరి ఆపద్బాంధవులని ఆయన చెప్పారు. 2024లో ప్రపంచవ్యాప్తంగా కనీసం 390 మంది సహాయ సహాయ రక్షణ సిబ్బంది మరణించారని, ఈ సంఖ్య అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే 31% పెరిగిందని అన్నారు. ఈ మరణాలు ముఖ్యంగా గాజాలో జరుగుతున్నాయని, అక్కడ 181 మంది సహాయ సిబ్బంది, సూడాన్‌లో 60 మంది మరణించారని వివరించారు.

**NSD**

**----------------------**

**PM- GAYA PROJECT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎల్లుండి బీహార్ లోని గయాలో ఆంట - సిమారియా ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం చేస్తారు. ఈ ప్రాజెక్టులో భాగంగా గంగా నదిపై దాదాపు రెండు కిలోమీటర్ల పొడవైన వంతెన ఉంది. ఇది పట్నా జిల్లాలోని మోకామా, బెగుసరాయ్ లను అనుసంధానం చేస్తుంది. ఈ సందర్భంగా భారత జాతీయ రహదారి సంస్థ సభ్యుడు అనిల్ చౌదరి న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.... ఈ వంతెనను పాత రెండు వరసల రైలు కమ్-రోడ్ వంతెన 'రాజేంద్ర సేతు'కు సమాంతరంగా నిర్మించినట్లు తెలిపారు.

**NSD**

**----------------------**

**SYRIA- FOREIGN AFF.**

దక్షిణ సిరియాలో ఉద్రిక్తతలను తగ్గించడానికి, సుస్థిరతను బలోపేతం చేసే చర్చలు జరపడానికి సిరియా విదేశాంగ అధిపతి అస్సాద్ హసన్ అల్-షిబానీ పారిస్‌లో ఇజ్రాయెల్ ప్రతినిధి బృందాన్ని కలుసుకున్నారు. ఉద్రిక్తతలను తగ్గించడం, సిరియా అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోకపోవడం, దశాబ్దాలుగా సరిహద్దును కాపాడుతున్న 1974 విరమణ ఒప్పందం పునరుద్ధరణపై అల్-షిబానీ, ఇజ్రాయెల్ ప్రతినిధి బృందం దృష్టి సారించిందని సిరియా అధికారిక వార్తా సంస్థ (SANA) పేర్కొంది. అమెరికా మధ్యవర్తిత్వంలో

జరిగిన ఈ సమావేశం, సిరియా ప్రాదేశిక సమగ్రతను కాపాడటానికి, ప్రాంతీయ భద్రతను ప్రోత్సహించడానికి ఉద్దేశించిన విస్తృత దౌత్యపరమైన ప్రయత్నంలో భాగంగా ఉంది.

**NSD**

**----------------------**

**MORN IMD WEATHER**

గుజరాత్, గోవా, మహారాష్ట్ర తీరప్రాంతాల్లో ఈరోజు అతి భారీ వర్షాలు కురుస్తాయని, భారత వాతావరణ శాఖ అత్యంత అప్రమత్తం రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాబోయే రెండు, మూడు రోజుల్లో జమ్మూ కాశ్మీర్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, తూర్పు రాజస్థాన్‌లలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రాబోయే ఏడు రోజుల్లో మధ్యప్రదేశ్, సిక్కిం, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్ , తెలంగాణ, కర్ణాటక తీర ప్రాంతాల్లో కూడా ఈరోజు ఇలాంటి వాతావరణ పరిస్థితులే ఉంటాయని ఆ శాఖ పేర్కొంది. రాజధాని నగరం ఢిల్లీ లో రేపటి వరకు ఉరుములతో కూడిన తేలికపాటి జల్లులు కురుస్తాయని వాతావరణ శాఖ సూచించింది.

**NSD**

**----------------------**

**TELANGANA - RAIN**

తెలంగాణలో కృష్ణా, గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా, నదులపై ఉన్న జలాశయాల్లో నీటిమట్టం ఉధృతంగా పెరుగుతోంది. శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్, శ్రీపాద ఎల్లంపల్లి, నిజాంసాగర్ ప్రాజెక్టులలో భారీ వరద నీరు వచ్చి చేరుతోంది.

**NSD**

**----------------------**

**MN : PAWAN　　　　DPP　　　　20.08.2025**

**PARLIAMENT - ADJOURN**

Both the Houses of the parliament have been adjourned till 12:00 noon following opposition parties' uproar over various issues including Special Intensive Revision of electoral roll in Bihar. When the Lok Sabha

House assembled at 11:00 AM, the opposition parties started a protest demanding discussion on the issue of SIR. Lok Sabha Speaker Om Birla expressed displeasure over the behaviour of the protesting members saying that disrupting the proceedings of the House is not appropriate. Despite the appeal, the opposition members continued with their protest following which, the Speaker adjourned the House till 12:00 noon.

Similar scenes were witnessed in the Rajya Sabha also. When the Rajya Sabha assembled at 11:00 AM, Deputy Chairman Harivansh said that he had received 18 adjournment notices from different political parties relating to various issues, but the notices were rejected citing ruling. Following this the opposition members started sloganeering. Harivansh tried to run Zero Hour saying that this business is for members and they can raise issues of public importance. As the pandemonium continued, the Deputy Chairman adjourned the House till 12:00 noon.

**PARLIAMENT TEAM/MAIL/1140 HRS**

**RADHAKRISHNAN - NOMINATION**

NDA's Vice Presidential candidate C P Radhakrishnan today filed his nomination at Parliament House. Prime Minister Narendra Modi, Union Minister's Amit Shah, Rajnath Singh, J P Nadda, Kiren Rijiju and leaders of NDA allies including Chirag Paswan of LJP (R), Rajiv Ranjan Singh of JD (U), Praful Patel of NCP among others were present on the occasion.

Ahead of filing nomination for vice-presidential elections, C P Radhakrishnan paid floral tributes at Prerna Sthal in Parliament House complex, which houses statues of India's eminent leaders and freedom fighters. He first bowed before the statue of Father of nation Mahatma Gandhi and then paid tributes to other noted personalities. The Vice Presidential Election will be held on the 9th of next month.

**PARLIAMENT TEAM/MAIL/1149 HRS**

**FUR. REV. REKHA GUPTA ATTACK**

**The Delhi Police has detained the accused behind the attack on Delhi Chief Minister Rekha Gupta at her residence in the National Capital. BJP has condemned the attack.** Delhi BJP President Virendra Sachdeva informed that the accused was nabbed by people present at the spot and the police has launched an inquiry for further details. He mentioned that doctors have examined her and she is currently stable.

**[ SB - Virendra Sachdeva - <https://x.com/PTI_News/status/1958025459570208852> ]**

Delhi Cabinet Minister Parvesh Sahib Singh has also condemned the attack on the Delhi Chief Minister. In a social media post, Mr Singh said that the incident is highly condemnable and a direct assault on democratic values. He added that any attempt to disrupt this democratic process cannot be tolerated under any circumstances.

AAP leader and Leader of Opposition in the Delhi Assembly, Atishi has also condemned the attack. In a social media post, she said that in a democracy, there is a place for disagreement and protest, but there is no place for violence.

**<><>ADARSH/1100**

**SJ MP-I 20.08.2025**

**LS PARL BILLS**

Union Home Minister Amit Shah will introduce The Jammu and Kashmir Reorganisation (Amendment) Bill, 2025 in the Lok Sabha today to further amend the existing Jammu and Kashmir Reorganisation Act, 2019. During the session, Mr Shah is also expected to move the Constitution (One Hundred and Thirtieth Amendment) Bill, 2025, and The Government of Union Territories (Amendment) Bill, 2025. Meanwhile, Electronics and Information Technology Minister, Ashwini Vaishnaw will introduce The Promotion and Regulation of Online Gaming Bill, 2025 in the lower house of the parliament. The Bill will be moved to promote and regulate the online gaming sector. The Bill is also stated to protect individuals, especially youth and vulnerable populations, from the adverse social,

economic, psychological and privacy- related impacts of such games

**<><>ADARSH/0811**

**MN DP-I 20.08.2025**

**MODI-RAJIV**

Prime Minister Narendra Modi has paid tribute to former Prime Minister Rajiv Gandhi on his birth anniversary today.

**<>SAMARTH/ADARSH/0937**

**SJ MP-I 20.08.2025**

**MORN IMD WEATHER**

The Indian Meteorological Department (IMD) has issued a red alert for extremely heavy rainfall over Gujarat, Goa and coastal areas of Maharashtra for today. The IMD also predicted heavy rainfall over Jammu and Kashmir, Uttarakhand, Himachal Pradesh and eastern Rajasthan for the next two to three days. Similar conditions are expected over Madhya Pradesh, Sikkim, Chhattisgarh and Sub Himalayan West Bengal during the next seven days. In the southern part of the nation, these conditions will also prevail over coastal areas of Karnataka and Telangana today. The weather agency has also forecast very light to light rain with thundershowers till tomorrow over Delhi NCR.

**TELANGANA - RAIN**

In Telangana, reservoirs over Krishna and Godavari Rivers are nearing critical levels following incessant heavy rains in the catchment areas. Reservoirs including Sri Ram Sagar Project, Sripada Yellampalli and Nizamsagar projects over River Godavari and its tributaries are under pressure with heavy inflows following heavy rains. The Authorities have opened gates to prevent overtopping and to balance irrigation needs, drinking water supply and flood safety. Meanwhile, River Godavari is rising at Bhadrachalam prompting alerts. Despite there is some respite in rains during the past 24 hours, especially in North and East Telangana districts, flood inflows expected to rise as heavy rains reported at upper riparian

areas of major rivers in the state. Daily life has been severely hit, with families displaced in rain-hit areas especially in North and East Telangana districts. In Adilabad, a family of four which struck in flood waters, was rescued by the NDRF teams using ropes. Many residents from low lying areas were forced to leave their homes. Meanwhile, district collectors in the state have begun assessing the damage. Infrastructure has been hit hard while road access cutoff to dozens of villages in various districts. Dozens of other villages marooned in the rain-hit areas.  Crops in thousands of acres especially cotton and paddy submerged in Medak, Sanagareddy and Siddipet districts. Meanwhile, the Met officials forecast rains for the next 3 days.

**SJ** **MP-I I**
**20.08.2025**

**RELIEF - WORKERS**

UN Secretary-General Antonio Guterres praised relief workers on World Humanitarian Day and urged action to protect their safety  amidst conflicts and disasters around the world. He emphasized that humanitarians are the last lifeline for over 300 million people caught in conflict or disaster worldwide but face increasing dangers. In 2024, at least 390 aid workers were killed globally, marking a record high. This number represents a 31% increase from the previous year. These deaths were particularly concentrated in Gaza which is 181 aid workers and 60 in Sudan . <><>

**SAKSHI/IANS/0712HRS**

**MORN. CHINESE FM VISIT**

India and China have agreed to resume direct flight connectivity between Chinese mainland and India at the earliest, and finalize an updated Air Services Agreement. Both sides came to this agreement during bilateral talks between Chinese Foreign Minister Wang Yi's and External Affairs Minister Dr. S. Jaishankar in New Delhi. Our correspondent reports that the two sides had positive, constructive and forward-looking

discussions during the meeting on bilateral, regional and international issues of common interest. We have a detail report from our correspondent:-

**[ VC - Adarsh /dubbing ]**

*Both sides have agreed to explore and resume various official bilateral dialogue mechanisms and exchanges. These include the setting up of a Working Group to advance effective border management in order to maintain peace and tranquility in the Indo-China border areas. The third meeting of the India-China High-level Mechanism on People-to-People Exchanges will be held in India next year as part of the agreement. Both sides agreed to set up an Expert Group to explore Early Harvest in boundary delimitation in the India-China border areas. The two sides exchanged views on trans-border rivers cooperation and agreed to give full play to the role of India-China Expert Level Mechanism on Trans-border Rivers and keep communication on renewal of the relevant MoUs.*

**SYRIA- FOREIGN AFF.**

Syria's Foreign Affairs Chief, Assad Hassan al-Shibani, met with an Israeli delegation in Paris to discuss efforts to reduce tensions and bolster stability in southern Syria. According to Syria's state news agency (SANA) Al-Shibani and the Israeli delegation focused on de-escalation, non-interference in Syria's internal affairs, and the revival of the 1974 disengagement agreement that has governed the frontier for decades. Their talks also covered ways to monitor the ceasefire in Sweida province, a flashpoint in the country's south.The meeting, held under US mediation, is part of a wider diplomatic push to safeguard Syria's territorial integrity and promote regional security.